

# తెలంగాణా రాష్ట్రంలో "మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం" అమలుపై నివేదిక

లిబ్ టెక్ ఇండియా

**18** జనవరి **2021**

ఇమెయిల్: libtech.asara@gmail.com | +91 92465 22344

http://libtech.in/ LibtechIndia @libTechIndia

# పరిచయం

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (2005), దేశంలోని ప్రతి గ్రామీణ కుటుంబం, ఉపాధిని పొందడానికి చట్టపరమైన అర్హతను కల్పిస్తుంది.

**పథకం లోని కార్మికులకు ఉపాధి హామీ చట్టం కల్పిస్తున్న కీలక హక్కులు:**

1. **100 రోజుల పని:** ప్రతి గ్రామీణ కుటుంబానికి సంవత్సరం లో వంద రోజుల పనికి చట్ట బద్ధమైన హామీ
2. **నిరుద్యోగ భృతి:** పని కోరిన పదిహేను రోజుల లోపు దరఖాస్తుదారునికి ఉపాధి కల్పించకపోతే, ఆ దరఖాస్తుదారునికి రోజువారీ నిరుద్యోగ భృతి చెల్లింపు.
3. **ఆలస్యానికి నష్టపరిహారం:** ఒకవేళ పని పూర్తియైన తేదీ నుండి పదిహేను రోజుల లోపు వేతనాలు చెల్లించకపోతే, కార్మికునికి నష్ట పరిహారం పొందే హక్కు.

## ఈ నివేదిక గురించి

ఈ నివేదిక, అందుబాటులో గల ప్రభుత్వ సమాచారం(డేటా) ఆధారం గా తయారు చేయబడింది. అన్ని విశ్లేషణలకు ఏప్రిల్ నుండి డిసెంబర్ సమాచారం ఉపయోగించుకున్నాం. కల్పించబడిన ఉపాధి , జారీ చేసిన జాబ్ కార్డులు , వేతన చెల్లింపులకు సంబంధిత సమస్యలు ఈ నివేదికలో విశ్లేషించబడ్డాయి. జనవరి 03, 2021 నాటికి అందుబాటులో ఉన్న పబ్లిక్ డేటా ను ఉపయోగించి విశ్లేషించడమైంది.

ఈ నివేదికలో కొత్త కార్మికుల నమోదు, మొత్తం / సగటు పనిదినాలు, మరియు సాంకేతిక సమస్యల కారణంగా చిక్కుకున్న కార్మికుల వేతన చెల్లింపుల వివరాలు ఉంటాయి. MGNREGA అమలు ను మెరుగుపర్చడానికి ఈ నివేదిక సహకరిస్తుందని ఆశిస్తున్నాం.

# ప్రధాన గణాంకాలు

టేబుల్ *1:* జాతీయ మరియు రాష్ట్ర ప్రధాన ఉపాధి గణాంకాలు

| క్రమ. సంఖ్య | అంశం | జాతీయ స్థాయిలో | తెలంగాణా రాష్ట్ర స్థాయి లో | తెలంగాణా వాటా |
|---|---|---|---|---|
| 1. | పథకం ఆరంభము నుండి జారీ చేసిన జాబ్ కార్డులు | 14.76 కోట్లు | 53. 45 లక్షలు | 3.6% |
| 2. | 2020-21 ఆర్థిక సంవత్సరంలో కల్పించిన ఉపాధి హామీ పని దినాలు | 303.67 కోట్ల రోజులు | 13.62 కోట్ల రోజులు | 4.5% |

| | | | | |
|---|---|---|---|---|
| 3. | 2020-21 సం.. నకు ప్రతి కుటుంబానికి సగటున అందిన పని దినాలు | 44.15 రోజులు | 45.32 రోజులు | - |
| 4. | 2020-21 సం.. నకుప్రతి వ్యక్తి కి రోజుకు సగటు వేతనం | ₹200. 26 | ₹ 168.45 | - |
| 5. | 2020-21 సం.. నకు SC పని దినాలు | 18. 97% | 22. 54% | - |
| 6. | 2020-21 సం.. నకు ST పని దినాలు | 15. 79% | 20. 03% | - |
| 7. | 2020-21 సం.. నకు మహిళా కార్మికుల పని దినాల వాటా | 52.67% | 58.16 % | - |
| 8. | సాంకేతిక సమస్యల కారణంగా పెండింగ్ లో ఉన్న మొత్తం వేతనాలు | 209.72 కోట్లు | ₹ 32.81 కోట్లు | 15.6% |
| 9. | 2020-21 సం.. నకు కేంద్రం విడుదల చేసిన మొత్తం | ₹ 86,195.88 కోట్లు | ₹ 3447.83 కోట్లు | 4% |

# ఉపాధి మరియు పనులు

## 1.1 జాబ్‌కార్డులు

దాదాపు **3 లక్షల** (2,94,262) కొత్త జాబ్‌కార్డులు ఈ ఆర్థిక సంవత్సరంలో కొత్త జారీ చేయబడ్డాయి. ఇది ఆరంభం నుండి జారీ చేసిన అన్ని జాబ్‌కార్డ్‌లలో 5.5%. ఈ ఏడాది **6.31 లక్షల మంది** కార్మికులను ఉపాధి హామీ పథకం లో చేర్చారు. జిల్లా వారీగా జాబ్‌కార్డ్ జారీ చేయబడిన మరియు నమోదు చేయబడిన కార్మికుల సంఖ్య పట్టిక 2 లో క్రింద ఇవ్వబడింది. కామారెడ్డి, సంగారెడ్డి రంగారెడ్డి, మరియు నిజామాబాద్ జిల్లాలలో ఈ సంవత్సరంలో ఎక్కువ జాబ్‌కార్డ్‌లను ఇచ్చారు మరియు జె. భోపాలపల్లి, కొమరం భీమ్, మంచిర్యాల , జిల్లాలలో అతి తక్కువ జాబ్‌కార్డ్‌లను ఇచ్చారు .

టేబుల్ *2: 20-21* ఆర్థిక సంత్సరం లో జిల్లాల వారీగా జారీ చేసినా జాబ్‌కార్డులు మరియు నమోదు అయిన కార్మికులు


| జిల్లాలు | జారీ చేసిన జాబ్ కార్డులు | జాబ్ కార్డు లోని నమోదు ఇన కార్మికుల సంఖ్య |
|---|---|---|
| ఆదిలాబాద్ | 6,375 | 14,445 |
| భద్రాది కొత్తగూడెం | 8,644 | 22,814 |
| జగిత్యాల | 14,967 | 22,572 |
| జనగాం | 5,072 | 10,081 |
| జయశంకర్ భోపాలపల్లి | 2,052 | 6,349 |
| జోగులాంబ గద్వాల | 7,728 | 15,874 |
| కామారెడ్డి | 47,635 | 76,627 |
| కరీంనగర్ | 5,616 | 11,943 |

| | | |
|---|---|---|
| ఖమ్మం | 10,118 | 23,329 |
| కొమరం భీమ్ ఆసిఫాబాద్ | 2,436 | 6,387 |
| మహబూబాబాద్ | 7,790 | 18,493 |
| మహబూబ్ నగర్ | 8,755 | 17,282 |
| మంచిర్యాల | 2,122 | 6,088 |
| మెదక్ | 7,446 | 20,085 |
| మేడ్చల్ | 2,597 | 2,808 |
| ములుగు | 3,153 | 7,148 |
| నాగర్ కర్నూల్ | 9,809 | 21,187 |
| నల్గొండ | 13,055 | 34,808 |
| నారాయణ్ పేట్ | 6,972 | 17,663 |
| నిర్మల్ | 7,272 | 20,295 |
| నిజామాబాద్ | 16,323 | 33,015 |
| పెద్దపల్లి | 3,694 | 7,859 |
| రాజన్న సిరిసిల్ల | 5,781 | 14,022 |
| రంగారెడ్డి | 18,833 | 35,571 |
| సంగారెడ్డి | 17,855 | 35,161 |
| సిద్దిపేట | 8,582 | 22,042 |
| సూర్యాపేట | 11,750 | 31,785 |
| వికారాబాద్ | 8,862 | 25,078 |
| వనపర్తి | 5,974 | 14,215 |
| వరంగల్ అర్బన్ | 3,907 | 7,057 |
| వరంగల్ రూరల్ | 6,693 | 16,059 |
| యాదాద్రి భువనగిరి | 6,394 | 13,075 |
| మొత్తం | 2,94,262 | 6,31,217 |

## 1.2 ఉపాధి

### 1.2.1 రాష్ట్ర స్థాయిలో


ముందు ఆర్థిక సంవత్సరంతో పోల్చితే 20-21 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణలో 292 లక్షల పని దినాలు పెరిగినట్లు గ్రాఫ్ 1 నుండి తెలుస్తుంది, అంటే ఉపాధి 27.2% మేరకు పెరిగింది.




గ్రాఫ్ *1:* తెలంగాణలోని గత మూడు ఆర్థిక సంత్సరాలలో పని దినాలు

## 1.2.2 జిల్లాల వారీగా ఉపాధి

గ్రాఫ్ *2:* గత మూడు ఆర్థిక సంవత్సరాలలో జిల్లా వారీగా పని దినాలు (లక్షల్లో) (ఆరోహణ క్రమంలో. *20-21* ఆర్థిక సంవత్సరంలోని పని దినాలు)




పెద్దపల్లి, జయశంకర్-భోపాలపల్లి, మరియు వరంగల్ (అర్బన్) మినహా, ప్రతి జిల్లాలోనూ గత రెండేళ్ళతో పోలిస్తే, 20-21 ఆర్థిక సంవత్సరంలో ఎక్కువ ఉపాధి కల్పన జరిగింది. 100.33 లక్షల పని దినాల ఉపాధికల్పనతో కామారెడ్డి జిల్లా రాష్ట్రంలో ప్రథమస్థానంలో ఉండగా 1.64 లక్షల పని దినాల కల్పనతో మేడ్చల్ జిల్లా చివరిస్థానంలో ఉంది.

## 1.3 జిల్లాల వారీగా కుటుంబ సమాచారం

దాదాపు ప్రతి జిల్లాలో ఉపాధి పెరుగుదల ఉందని గణాంకాలు చెబుతున్నప్పటికీ, కుటుంబ స్థాయి ఉపాధి డేటాను (టేబుల్ 4) పరిశీలిస్తే కేవలం 6.65% కుటుంబాలు మాత్రమే తమ కోటా 100 రోజుల పనిని పూర్తి చేశాయని తెలుస్తుంది. సగటున, ప్రతి కుటుంబానికీ ఈ సంవత్సరం 45.3 రోజుల ఉపాధి లభించింది. 2018-19 ఆర్థిక సంవత్సరంలో సగటు పనిదినాలు 46.53, మరియు 2019-20 ఆర్థిక సంవత్సరానికి 43.28 పనిదినాల ఉపాధిల లభించింది. ఈ సంవత్సరం ఉపాధిలో భారీ పెరుగుదల నమోదు అయినప్పటికీ, ప్రతి జిల్లాలో 100 రోజుల పనిని పూర్తి చేసిన కుటుంబాల శాతం చాలా తక్కువగా ఉంది. కామారెడ్డి, మహబూబ్ నగర్ మరియు రాజన్న సిరిసిల్ల జిల్లాలో మాత్రమే 10 శాతం కుటుంబాలు 100 రోజుల పనిని పూర్తి చేశాయి . మిగితా 8 జిల్లాల్లో, 5% కన్నా తక్కువ కుటుంబాలు 100 రోజుల పనిని పూర్తి చేశాయి, అయితే జయ శంకర్ భోపాలపల్లి లో కేవలం, 2.87% కుటుంబాలు మాత్రమే 100 రోజుల పనిని పూర్తి చేశాయి.

టేబుల్ *3:* జిల్లా వారీగా పనిదినాల సమాచారం, కుటుంబానికి సగటున పని దినాల్ని ఆరోహణ క్రమంలో క్రమబద్ధీకరించబడింది)

| జిల్లా | ప్రతి కుటుంబానికి | 100 రోజుల పనిని పూర్తి చేసుకున్న | రాష్ట్ర సగటుకంటే ఎక్కువ ( >45.3 ) | రాష్ట్ర సగటుకంటే తక్కువ (< 45.3 ) |
|---|---|---|---|---|

| | సగటు పని దినాలు | కుటుంబాల శాతం | పనిదినాలు ఉన్న మండలాలు | పనిదినాలు ఉన్న మండలాలు |
|---|---|---|---|---|
| మేడ్చల్ | 30.80 | 5.54 | 0 | 5 |
| జయశంకర్ భోపాలపల్లి | 33.79 | 2.87 | 1 | 10 |
| కరీంనగర్ | 34.25 | 3.62 | 1 | 14 |
| యాదాద్రి భువనగిరి | 35.57 | 4.23 | 1 | 16 |
| వరంగల్ (అర్బన్) | 35.68 | 4.45 | 1 | 15 |
| మహబూబాబాద్ | 36.16 | 3.62 | 1 | 15 |
| వరంగల్ రూరల్ | 37.62 | 4.89 | 1 | 6 |
| పెద్దపల్లి | 37.77 | 5.17 | 2 | 11 |
| జోగులాంబ గద్వాల | 38.92 | 6.3 | 0 | 12 |
| ఖమ్మం | 39.39 | 4.22 | 0 | 20 |
| మంచిర్యాల | 39.65 | 5.4 | 5 | 11 |
| నల్గొండ | 40.17 | 5.89 | 9 | 22 |
| కొమరం భీమ్ ఆసిఫాబాద్ | 41.74 | 4.53 | 6 | 9 |
| జనగాం | 42.56 | 5.03 | 4 | 8 |
| జగిత్యాల | 42.86 | 6.91 | 7 | 11 |
| నారాయణపేట | 43.7 | 8.74 | 5 | 6 |
| సూర్యాపేట | 43.81 | 5.63 | 10 | 13 |
| నాగర్ కర్నూల్ | 44.84 | 6.26 | 8 | 12 |
| నిజామాబాద్ | 46.56 | 7.47 | 16 | 11 |
| సంగారెడ్డి | 47.46 | 5.9 | 14 | 11 |
| ములుగు | 47.57 | 6.46 | 6 | 3 |
| మహబూబ్ నగర్ | 47.73 | 10.07 | 8 | 6 |
| భద్రాద్రి కొత్తగూడెం | 48.37 | 6.72 | 13 | 9 |
| మెదక్ | 49.23 | 7.2 | 17 | 3 |
| రాజన్న సిరిసిల్ల | 49.3 | 10.12 | 8 | 4 |
| నిర్మల్ | 49.94 | 6.25 | 16 | 2 |

| | | | | |
|---|---|---|---|---|
| వనపర్తి | 51.24 | 9.45 | 11 | 3 |
| ఆదిలాబాద్ | 51.74 | 8.02 | 13 | 4 |
| సిద్ధిపేట | 51.84 | 8.84 | 18 | 5 |
| రంగారెడ్డి | 54.33 | 9.49 | 14 | 7 |
| వికారాబాద్ | 55.13 | 8.04 | 16 | 2 |
| కామారెడ్డి | 62.66 | 15.61 | 22 | 0 |
| **మొత్తం / సగటు** | **45.32** | **6.65** | **254** | **286** |

జిల్లా స్థాయిలో సగటు పని దినాలు ఎలా మారుతున్నాయో టేబుల్ 3 చూపిస్తుంది. అయితే, లోతుగా పరిశీలిస్తే  మండల స్థాయిలో ఉపాధి కల్పనా తీరు కూడా విస్తృతంగా మారుతుందని తెలుస్తుంది. ఉపాధి కల్పన తక్కువగా ఉన్న జిల్లాల్లో కూడా, ఉపాధి కల్పనలో మెరుగైన ప్రదర్శన కనబరచిన మండలాలు ఉన్నాయి.


## 1.4 ఏ విధంగా విభిన్న వర్గాలు ఉపాధి హామీ పనిలో పాల్గొన్నారు?

ప్రస్తుత ఆర్థిక  సంవత్సరానికి కొత్త జాబ్ కార్డు ల మంజూరు మరియు ఉపాధి కల్పనలో రాష్ట్రం గణనీయంగా వృద్ధి నమోదు చేసింది.  ఐతే పెరిగిన ఉపాధిలో ఎస్సీ, ఎస్టీ, మరియు మహిళల వాటా ఏ మేరకు ఉందో  ఈ సెక్షన్ లో చూద్దాం. ఉదాహరణకు, జాతీయ స్థాయిలో, MGNREGAలో ఉపాధి కల్పన పెరిగినా, మహిళల వాటా మాత్రం తగ్గింది.  ఈ పరిస్థితి తెలంగాణ లో కూడా కూడా మనం చూడొచ్చు.

### 1.4.1 మహిళలు

తెలంగాణ లో ఉపాధి హామీ పథకం పనిలో మహిళల భాగస్వామ్యం  జాతీయ సగటు కంటే ఎక్కువగా ఉంది, కానీ గత సం.. తో పోల్చితే ఈ సంవత్సరం తగ్గింది.  ఈ సంవత్సరం ఉపాధి హామీ పని దినాలలో  32% పెరుగుదల ఉంది మరియు మహిళల పని దినాల సంఖ్య 134.11 లక్షలు పెరిగింది, ఐతే పని దినాల వాటా 5.4% తగ్గింది. ఈ సంవత్సరం తెలంగాణా సగటు వేతన పరంగా ఈ తగ్గుదలను లెక్కిస్తే, మహిళలు వాస్తవానికి తెలంగాణ లో ₹ 75 కోట్లకు పైగా వేతనాలను కోల్పోయారు.

*గ్రాఫ్ : చివరి 3 ఆర్థిక సం.. లలో  మహిళల  ఉపాధి వాటా*





| FY | Total PDs | No. of Women PDs | % of Women PDs |
|---|---|---|---|
| 18-19 | 1177.29 | 739.33 | 62.80 |
| 19-20 | 1071.14 | 658.75 | 61.50 |
| 20-21 | 1363.24 | 792.86 | 58.16 |

టేబుల్ 4: చివరి 3 ఆర్థిక సం.. లలో  మహిళా కార్మికుల పని దినాలు

### 1.4.2 ఎస్సీ / ఎస్టీ

తెలంగాణలో ఎస్సీ, ఎస్టీ వర్గాల కార్మికులు ఉపాధి హామీలో పాల్గొనడంలో జాతీయ సగటు కంటే ఎక్కువగా తెలంగాణా శాతం ఎక్కువ ఉన్నదీ , ఎస్సీ పని దినాలు 70 లక్షలకు పైగా పెరిగింది మరియు మొత్తం పని దినాల వాటాలో 12.95% పెరిగింది. ముఖ్యంగా ఎస్టీ ఉపాధి వాటా ఈ సంవత్సరం దాదాపు 13% పెరిగింది మరియు 85 లక్షల పని దినాలు పెరిగినై.

గ్రాఫ్ 4: చివరి 3 ఆర్థిక సం..లలో ఎస్సీ/ఎస్టీ లకు కల్పించిన ఉపాధి.




| FY | Total PDs | % of SC PDs | No. of SC PDs | % of ST PDs | No. of ST PDs |
|---|---|---|---|---|---|
| 18-19 | 1177.29 | 22.39 | 263.59 | 17.36 | 204.37 |
| 19-20 | 1071.14 | 22.05 | 236.18 | 17.98 | 192.59 |
| 20-21 | 1363.24 | 22.48 | 306.45 | 20.31 | 277.69 |

టేబుల్ 5: చివరి 3 ఆర్థిక సం "లలో ఎస్సీ/ఎస్టీ పని దినాలు (లక్షల్లో).

# 2. వేతన చెల్లింపులు

MGNREGA చట్టం లో కార్మికుల పని పూర్తయిన 15 రోజుల్లోపు కార్మిక వేతనాలు చెల్లించాలని ఆదేశాలు ఉన్నపటికీ, సాంకేతిక కారణాల వల్ల వేతన చెల్లింపులు తరచుగా కార్మికుల ఖాతాలలో జమ కావు. తెలంగాణలో, ఈ సాంకేతిక కారణాలను 'రిజెక్ట్' లేదా 'సస్పెండ్' అని వర్గీకరించారు. రిజెక్ట్ అయిన చెల్లింపులు కేంద్రం నుండి వేతనాల ప్రక్రియ ఆరంభించినప్పటికీ, కానీ డేటా ఎంట్రీ, బ్యాంకు లో ఆధార్/NPCI మాపింగ్ వంటి సాంకేతిక లోపాల కారణంగా రిజెక్ట్ అవుతాయి - ఇది బౌన్స్ చెక్ లాంటి సమస్య. కార్మికుడి జాబ్ కార్డు కు మ్యాప్ చేయబడిన ఆధార్ లేదా బ్యాంక్ ఖాతా వివరాలు లేనప్పుడు సస్పెండ్ చెల్లింపులు జరుగుతాయి. లోపం గుర్తించబడకపోతే ఆ కార్మికుడి తదుపరి వేతన చెల్లింపులు కూడా రిజెక్ట్ అవుతాయి మరియు MGNREGA క్రింద వారికి ఎటువంటి వేతనాలు అందవు. జనవరి 3, 2021 నాటికి MGNREGA లో చెల్లింపు సమస్యలు అత్యధికంగా ఉన్నాయి, ప్రస్తుతం దేశవ్యాప్తంగా 200 కోట్లకు పైగా వేతనాలు రిజెక్ట్ లో ఉన్నాయి.


## రాష్ట్ర స్థాయి సమాచారం

- రిజెక్ట్ ఐన రాష్ట్రాల స్థానంలో తెలంగాణా జాతీయ స్థాయిలో 22 స్థానంలో వుంది.
- అన్ని లావాదేవీలలో 1.55% రిజెక్ట్ అవుతున్నాయి .
- దేశవ్యాప్త లావాదేవీలలో 3.09%, మరియు దేశవ్యాప్తంగా వేతన మొత్తంలో 14.4%, తెలంగాణలో రిజెక్ట్ అయినాయి.
- తెలంగాణా లో రూ. 30 కోట్లు (3 లక్షల లావాదేవీలు) రిజెక్ట్ లో ఉన్నాయి
- తెలంగాణా లో రూ. 3 కోట్లు (20 వేల మంది కార్మికులను) సస్పెండ్ లో ఉన్నాయి.

## జిల్లా-స్థాయి సమాచారం

దిగువన ఉన్న గ్రాఫ్ 20-21 ఆర్థిక సంవత్సరానికి తెలంగాణలో జిల్లాల వారీగా రిజెక్ట్ / సస్పెండ్ అయినా మొత్తాలను అందిస్తుంది. రూ. 1.3 లక్షలకు పైగా కార్మికులను ప్రభావితం చేస్తున్న ఈ సమస్య వలన రూ. 33కోట్లు రిజెక్ట్ మరియు సస్పెండ్ కాబడ్డాయి.

గ్రాఫ్ *5: 20-21* ఆర్థిక సంవత్సరానికి తెలంగాణలో (లక్షల్లో) జిల్లాల వారీగా రిజెక్ట్ మరియు సస్పెండ్ అయినా మొత్తం.




నల్గొండ జిల్లాలో అత్యధిక వేతనాలు రిజెక్ట్ మరియు సస్పెండ్ అయినాయి. ఐతే నూతన జాబ్‌కార్డ్లు, మరియు ఉపాధి కల్పనలో నల్గొండ జిల్లా ఈ సంవత్సరం రెండవ స్థానంలో ఉంది. తెలంగాణ లో ఉపాధి హామీ పని దినాల కల్పనలో ప్రథమ స్థానంలో ఉండే కామారెడ్డి జిల్లా, ఈ సంవత్సరంలో కూడా ఉపాధి కల్పనలో, కొత్త జాబ్‌కార్డ్లను మంజూరు చేయడంలో ఉత్తమ ప్రదర్శన కనబరిచింది. అత్యుత్తమ పనితీరు కనబరిచిన మండలాల లో సగం కామారెడ్డి నుండే ఉన్నాయి, మరియు కామారెడ్డి రిజెక్ట్ / సస్పెండ్ వేతనాలలో 23 వ స్థానంలో ఉంది, అనగా కామారెడ్డి జిల్లాలో అతి తక్కువ సంఖ్యలో కార్మికులు వేతన చెల్లింపులలో సాంకేతిక సమస్యలు ఎదుర్కొంటున్నారు.

# లిబ్ టెక్ - ఇండియా గురించి

భారతదేశంలో ప్రజా సేవల మెరుగుదలపై ఆసక్తి కలిగిన కొందరు ఇంజనీర్లు, సామాజిక కార్యకర్తలు మరియు సామాజిక శాస్త్రవేత్తలు కలసి **లిబ్ టెక్ ఇండియా** పేరుతో ఒక బృందంగా ఏర్పడి, గత 8 ఏళ్ళు గా ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలతో సహా దేశం లో పలు రాష్ట్రాల్లో పని చేస్తున్నారు. వివిధ ప్రభుత్వ పథకాల అమలు పై అధ్యయనం చేసి, ఎప్పటికప్పుడు నివేదికలను అందించడం లీబ్-టెక్ ఇండియా ముఖ్య కార్యక్రమాలలో ఒకటి.



ఫొటో గ్రాఫర్: జయంత్ సూరిశెట్టి

**ఈ నివేదిక కోసం పని చేసిన లిబ్ టెక్ ఇండియా బృందం సభ్యుల  పేర్లు**

**అజయ్ పల్లె స్వేరో | అనుష్క కాలే | అశోక్ దనవత్ | చక్రధర్ బుద్ధ | కౌసల్య ఆళ్ల
లావణ్య తమంగ్ | రణధీర్ మళ్ల | వెంకట కృష్ణ కగ్గా**